క్లుప్తంగా

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

తాండూరు రూరల్: ఇందూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెప్ప కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ అంజయ్య, నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం వారు ఇందూర్ గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెప్ప మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటన్నారు. మృతుని కుటుంబానికి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి రూ.5వేలు, ఇందూర్ గ్రామానికి చెందిన నరేందర్‌సేట్ రూ.10వేలు అందజేశారు.

భక్తిశ్రద్ధలతో మామిడికుంట జాతర

దుద్యాల్: చిలుముల మైల్వార్ అడవి ప్రాంతంలో వెలిసిన మామిడి కుంట ఆంజనేయ స్వామి జాతర శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రావణ మాసం మూడో శనివారం వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి స్వామి వారికి రథోత్సవం నిర్వహించారు. శనివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ జాతర వేడుకలకు చుట్టుపక్కల నుంచి సుమారు 20 గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



జెండా ఆవిష్కరిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

నవాబుపేట: యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. జెండావిష్కరణ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేఖర్, పాండురంగారెడ్డి, భుజంగం, రాజ్‌కుమార్, జనార్దన్‌రెడ్డి, రాజేష్, విఠల్, ప్రశాంత్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కాంగ్రెస్ లక్ష్యం

ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్



ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ అందిస్తున్న నాయకులు

దుద్యాల్: పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇళ్లు మంజూరు చేయాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని వాపోయారు. అనంతరం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందించడంతో పాటు ఇళ్ల నిర్మాణానికి ముగ్గుపోశారు. ఈ కార్యక్రమంలో సూర్యప్రకాశ్, నాయకులు పిట్ల మొగులయ్య, రాహుల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ జాం



స్వామినారాయణ్ గురుకుల పాఠశాల ఎదుట నిలిచిపోయిన వాహనాలు

మొయినాబాద్: మున్సిపాలిటీ పరిధిలో హిమాయత్‌నగర్ చౌరస్తాలోని స్వామినారాయణ్ గురుకుల పాఠశాల ముందు ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం హాస్టల్లో ఉండే విద్యార్థులను కలిసేందుకు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున వచ్చారు. వారి వాహనాలను హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారి పైనే నిలపడంతో అంతరాయం ఏర్పడి వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రహదారికి ఇరుపక్కల వాహనాలు పార్క్ చేయడంతో సుమారు అరగంటపాటు ట్రాఫిక్ జామ్ అయ్యింది. ట్రాఫిక్ పోలీసులు అక్కడే ఉన్నప్పటికీ రోడ్డుపైనే పార్క్ చేస్తున్న వాహనాలను పట్టించుకోలేదు. పాఠశాలలోని హాస్టల్ విద్యార్థుల వద్దకు వచ్చే తల్లిదండ్రుల వాహనాలు నిలిపేందుకు పాఠశాల ఆవరణలో పార్కింగ్ సౌకర్యం కల్పించలేదు. దీంతో వారు రోడ్డుపైనే నిలపడంతో స్థానికులు, ఇతర వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారానికోసారి ఇదే పరిస్థితి నెలకొంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ట్రాఫిక్ పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అన్నాచెల్లెల్ల జన్మజన్మల అనుబంధం

అన్నాచెల్లెల్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అయిన రక్షాబంధన్ వేడుకలను శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బాలికలు, యువతులు, మహిళలు వారివారి సోదరులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించుకున్నారు. నువ్వు నాకు.. నేను నీకు రక్ష అంటూ పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చి సోదరులకు రాఖీలు కట్టారు. దీంతో గ్రామాల్లో సందడి నెలకొంది. వేకువజామునే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



దౌల్తాబాద్: సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి



తాండూరు: వీహెచ్‌పీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు



తాండూరు: మండలి చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డికి రాఖీ కడుతున్న సోదరి నర్మదారెడ్డి



మోమిన్‌పేట: అన్నకు రాఖీ కడుతున్న చిన్నారి



యాలాల: తమ్ముడికి రాఖీ కడుతున్న చిన్నారి



పరిగి: మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డికి రాఖీ కడుతున్న అక్క అర్చన



బంట్వారం: బార్వాద్‌లో చిన్నారులకు రాఖీ కడుతున్న సోదరి



నవాబుపేట: నారెగూడలో సోదరుడికి రాఖీ కడుతున్న అక్కాచెల్లెళ్లు



తాండూరు: మున్సిపల్ జవాన్‌కు రాఖీ కడుతున్న పారిశుద్ధ్య కార్మికులు



ధారూరు: అవుసుపల్లిలో..



ధారూరు: రాఖీ కట్టిన తమ్ముడికి మిఠాయి తినిపిస్తున్న అక్క



బంట్వారం: ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీకాంత్‌రెడ్డికి రాఖీలు కట్టిన సోదరీమణులు



కొడంగల్: రాఖీ కడుతున్న చిన్నారి



తాండూరు: మైనార్టీ నాయకుడు ఈర్షద్‌కు రాఖీ కట్టిన మహిళలు



తాండూరు: రాఖీ కడుతున్న మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ దీప



కొడంగల్: రాఖీ సందర్భంగా ఆడ పడుచులకు చీరలు పెడుతున్న గృహిణి



దుద్యాల్: హస్నాబాద్‌లో తమ్ముళ్లకు రాఖీ కడుతున్న అక్కలు



దోమ: బొంపల్లిలో..



దోమ: మాజీ సర్పంచ్ రాజిరెడ్డికి రాఖీ కడుతున్న సోదరి



అనంతగిరి: వికారాబాద్‌లో రాఖీ కడుతున్న చిన్నారులు

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

పూడూరు: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేందర్ పేర్కొన్నారు. శనివారం పూడూరు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేశారు. అర్హులైన ప్రతిఒక్కరూ సీఎంఆర్‌ఎఫ్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు రాములునాయక్, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా దరఖాస్తు చేసుకోండి

తాండూరు రూరల్: పట్టాదారు పుస్తకం పొందిన రైతులు బీమా చేసుకోవాలని పెద్దేముల్ వ్యవసాయశాఖ అధికారి పవన్ ప్రీతం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ యేడాది జూన్ 5 నాటికి పాసు పుస్తకం పొందిన రైతులకు ఈ అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతు బీమా పత్రం, నామినేషన్ ఫారం, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, నామినీ పత్రాలతో ఈ నెల 13లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నవాబుపేట: మండలంలోని రైతులు 2025–26 సంవత్సరానికి రైతు బీమా చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని మండల వ్యవసాయాధికారి జ్యోతి తెలిపారు. జూన్ 5 వరకు కొత్తగా పాసుపుస్తకాలు తీసుకున్న రైతులు అర్హులని తెలిపారు. పట్టాదార్ పాసుపుస్తకం, ఆధార్ కార్డు, పట్టాదార్, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్‌లతో ఆయా గ్రామాల్లోని ఏఈఓలను సంప్రదించాలని తెలిపారు. ఆగస్టు 13 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని జ్యోతి తెలిపారు.

నందిగామ: రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రామశివరావు పేర్కొన్నారు. నందిగామలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కొత్త పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, జిరాక్స్‌లతో ఈ నెల 13 లోపు స్థానిక రైతు వేదికలో ఏఈఓలను సంప్రదించాలని సూచించారు. దరఖాస్తు దారుల వయసు18 సంవత్సరాల నుంచి 59 ఏళ్ల లోపు అర్హులని తెలిపారు. గతంలో రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని వారు మాత్రమే చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కొందుర్గు: కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సురేష్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకోనివారు, 2025, జూన్ 5 వరకు పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

కొందుర్గు: షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ సొంత ఖర్చులతో శనివారం కొందుర్గు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడారు. ఈ పాఠశాల గ్రామానికి దూరంగా ఉండటం, చుట్టూ పొదలు, పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించామన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ నిస్సి షెకీనా, ఉపాధ్యాయులు సయ్యద్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా నూలు పూర్ణిమ గాయత్రీయజ్ఞం

ఆమనగల్లు: పట్టణంలోని శ్రీ భక్తమార్కండేయస్వామి దేవాలయంలో శనివారం నూలు పూర్ణిమ గాయత్రీయజ్ఞం, యజ్ఞోపవీతధారణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలీయులు యజ్ఞోపవీత ధారణ చేశారు. అనంతరం పదోతరగతి, ఇంటర్‌లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను పద్మశాలీసంఘం, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు బాలకృష్ణ, కార్యదర్శి శివలింగం, కోశాధికారి సత్యరాములు, మండల పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షుడు మామిడిశెట్టి రవి, నాయకులు శ్రీనివాస్, అప్పం శ్రీనివాస్, శ్రీదర్, యాదగిరి, చెర్కు రవి, యాదగిరి, గుజ్జరి ప్రవీణ్, శ్రీధర్, కోట అశోక్, మధు, బావండ్ల శంకర్, భాస్కర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

టీయూడబ్ల్యూజే అధ్యక్షులు శివకుమార్, పాండు



ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టు సంఘం నాయకులు

కుల్కచర్ల: జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే పరిగి నియోజకవర్గ అధ్యక్షుడు శివకుమార్, కుల్కచర్ల మండల అధ్యక్షుడు పాండు పేర్కొన్నారు. శనివారం పరిగి ఎమ్మెల్యే టీ.రామ్మోహన్ రెడ్డి నివాసంలో ఆయనను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రం అందజేశారు. పది సంవత్సరాల నుంచి ఇళ్ల స్థలాలు కేటాయించక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అఖండ జ్యోతి ఉత్సవం

దుద్యాల్: రాకీ పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలోని మహంతేశ స్వామీ మఠం నందు శ్రీ మహర్షి యోగానంద స్వామి ఆధ్వర్యంలో అఖండ జ్యోతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా అఖండ జ్యోతి ఊరేగింపు చేపట్టారు. అనంతరం మహర్షి యోగానంద స్వామి మాట్లాడుతూ మానవులకు దుఃఖ నివారణకు సాత్విక జీవనం కొనసాగించాలన్నారు. ప్రతిఒక్కరూ నిత్యం యోగా, ధ్యానం చేయడం వల్ల శరీరం దృఢంగా, మనస్సు ప్రశాంతంగా ఉంటుందని వివరించారు. ఈ అఖండ జ్యోతి కార్యక్రమం ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీర్వచనం తీసుకున్నారు.



అఖండ జ్యోతితో ఊరేగింపుగా వస్తున్న యోగా గురువు, గ్రామస్థులు

ఘనంగా ముర్షద్ దర్గా ఉర్సు



ముర్షద్ దర్గాలో భక్తుల సందడి

తాండూరు: పట్టణంలోని హజ్రత్ సయ్యద్ అబ్దుల్ కరీం సహెబ్‌చిష్తి ఖలందరి మిర్జాయి రహమతుల్లా అలై ఉర్సు ఘనంగా నిర్వహించారు. కరీంసహెబ్ చిష్తి వారసుల నివాసాల నుంచి ఊదు, గంధం ఊరేగింపు చేపట్టారు. ఊరేగింపు దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు తాండూరు ప్రజలే కాకుండా కర్నాటక రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి దర్గాలో ప్రార్థనలు చేశారు. ఈ ఉత్సవాలకు కాంగ్రెస్ నాయకులు ఆర్‌బీఎల్ సంస్థ సీఈఓ శ్రీనివాస్‌రెడ్డి హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జుబేర్‌లాల, నాయకులు అబ్దుల్ రవూఫ్, సయ్యద్ ఘనిపాష తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

షాబాద్: బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా కౌన్సిల్ సభ్యుడు పీసరి సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని ఏట్ల ఎర్రవల్లి గ్రామంలో 225 పోలింగ్ బూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. అధ్యక్షుడిగా నాగరాజు యాదవ్‌ను ఎనుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతీ గ్రామంలో బీజేపీ జెండా ఎగరాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రాజీవ్‌రెడ్డి, శక్తి కేంద్రం ఇన్‌చార్జి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న సతీశ్‌రెడ్డి